ఆదిలాబాద్-మంచిర్యాల
తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaaa.com
◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్
సోమవారం 17
జూన్ 2024 , పేజీలు 04





## ప్రజా శ్రేయస్సు, జిల్లా అభివృద్ధికి
# అందరం సమిష్టిగా కృషి చేద్దాం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జూన్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజా శ్రేయస్సు, జిల్లా అభివృద్ధి కొరకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఐ.ఎ.ఎస్.అధికారుల బదిలీలలో భాగంగా జిల్లాకు వచ్చిన కుమార్ దీపక్ ఆదివారం నూతన జిల్లా కలెక్టర్‌గా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో బాధ్యతలు



స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ, అభివృద్ధి కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ఫలాలను జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికార యంత్రాంగంతో కలిసి పని చేస్తానని అన్నారు.నూతన జిల్లా కలెక్టర్‌గా వచ్చిన కుమార్ దీపక్‌కు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,ఎన్నికల తహసిల్దార్ శ్రీనివాస్,నస్పూర్ తహసిల్దార్ శ్రీనివాస్‌లు స్వాగతం పలికారు.నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా నిధులు నిర్వహించిన కుమార్ దీపక్ పదోన్నతిపై జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఫిబ్రవరి 1,2023 నుండి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన బదావత్ సంతోష్ బదిలీపై వెళ్లారు.

## నూతన కలెక్టర్‌గా బాధ్యతలు
# స్వీకరించిన అభిలాష అభినవ్

**నిర్మల్ జూన్ 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా అభిలాష అభినవ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అభిలాష అభినవ్‌కు నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో కలెక్టర్‌గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను ఆర్డీఓ, ఇతర జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది స్వాగతంపలికి మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.





## నిబంధలను పాటించని
# ప్రయివేటు స్కూల్ వాహనాలు

**- వాహనాలపై అడుగడుగునా నిఘా**
**- తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి అంటున్న అధికారులు**

**కడెం,జూన్ 16, సూర్య మేజర్ న్యూస్ :**

కొత్త విద్యా సంవత్సరం ఈ నెల 12 వ తారీఖు బుధవారం రోజున ప్రారంభం కావడం జరిగింది. తల్లిదండ్రులు తాము పడిన




కష్టం తమ బిడ్డలు పడకూడదని, వారి పిల్లలు బాగా చదువుకొని భవిష్యత్తులో మంచిగా ఎదగాలని కోటి ఆశలతో తమ బిడ్డల్ని పాఠశాలలకు పంపించడానికి తల్లిదండ్రులు ప్రయత్నాలు ప్రారంభిస్తారు.ఈ క్రమంలో తమ బిడ్డల్ని ఎంత దూరం పంపించడానికి అయినా సిద్ధపడుతున్నారు. విద్యార్థుల శ్రమను ఒత్తిడిని వారు గమనించడం లేదు,మరోపక్క మండలంలోని ప్రైవేటు పాఠశాలలో కాలం చెల్లిన సరే నాణ్యత ప్రమాణాలు లేని బస్సులు మరియు టాటా మ్యాజిక్లను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. తరువాయి...2లో

## బక్రీద్ పండుగకు
# భారీ బందోబస్తు ఏర్పాటు

**- జిల్లా వ్యాప్తంగా 6 చెక్పోస్టులతో ముమ్మర తనిఖీలు - మతసామరస్యాన్ని కాపాడుతూ పండుగలను నిర్వహించుకోవాలి - జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ - సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మకూడదు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 16 జూన్ సూర్య మేజర్ న్యూస్**

బక్రీద్ పండుగను జిల్లా ప్రజలు మత సామరస్యాన్ని కాపాడుతూ, సోదర భావంతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు రేపటి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన బందోబస్తు నిర్వహించబోయే అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వార దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా ఆరు చెక్పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. అసిఫాబాద్, కాగజ్నగర్, రెబ్బెన, జైనూరు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా కాపాడుతూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తుల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మకూడదని తెలియజేశారు, సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు ఇతరుల మనోభావాలు దెబ్బ తినే విధంగా అసభ్యకరమైన పోస్టు వచ్చిన, ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా సమన్వయం పాటిస్తూ అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మరాదని వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఎటువంటి సమాచారం అందజేయాలన్న డైల్ - 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సంప్రదించాలని తెలియజేశారు. ఎవరైనా వ్యక్తులు కావాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూసిన లేదా ఏవైనా అవాంఛనీయ చర్యలకు పాల్పడిన వారి పైన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.



నిబంధలను పాటించని

# ప్రయివేటు స్కూల్ వాహనాలు

మొదటి పేజీ తరువాయి...



### మండలంలో ప్రయివేటు పాఠశాల తీరిది

బస్సులు మరియు టాటా మ్యాజిక్‌లు నడిపే విద్యాసంస్థలన్నీ తప్పనిసరిగా తమ వాహనాల పట్టుత్వాన్ని రవాణా అధికారుల ద్వారా తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు ఉన్నాయి. కేవలం బడి బస్సుల తనిఖీకి ప్రత్యేక బృందాలను కూడా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అయితే తమ బస్సులను పరీక్షింప చేసుకున్న పాఠశాలల సంఖ్య అతి తక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. బడి బస్సులు మరియు టాటా మ్యాజికుల సామర్థ్య ధ్రువపత్రం పొందాల్సిన గడువు ముగిసి పాఠశాలలు ప్రారంభం అయినా కూడా యాజమాన్యాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు పలువురు. తమ నాణ్యత ప్రమాణాల మీద యాజమాన్యాలకే నమ్మకం లేకపోతే ఇక బాలల ప్రాణాలకు ఎవరు దిక్కుని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తల్లిదండ్రులు దృష్టి సారించాలి

పిల్లలను బడిలో చేర్పించామని,ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నీ దగ్గరుండి పాఠశాల వారే చూసుకుంటారని చేతులు దులుపుకుంటే సరిపోదు అంటున్నారు నిపుణులు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన అన్నింటిపైన తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలనీ, బడి వాహనాల ఫిట్‌నెస్, వాహనాలలోని లోపాలు, పరిమితికి మించిన పిల్లలను ఎక్కించుకునే వాటిపైన, వేగంగా వాహలను నడపేతే అలాంటి వాటిపైన ఎప్పటికప్పుడు ఆరా తీయాలి అని అంటున్నారు. లోపాలను పాఠశాల యాజమాన్యాలకు తప్పక ఫిర్యాదు చేయాలి అంటున్నారు.

### సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలి
### - సునకరి రాజేష్, నాయకులు నచ్చన్ ఏళ్ళపుర్

బడి వాహనాల ప్రమాణాల కోసం ప్రభుత్వం విధించిన నియమాలను యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలి . సామర్థ్య ప్రమాణాలు లేని వాహనాలను అధికారులు గుర్తించి వాటిపై తగిన చర్యలు తీసుకోవాలి.బడి వాహనాలను నడిపే డ్రైవర్లు తగిన లైసెన్సు కలిగి ఉండాలి. ఖానాపూర్ , కడెం , పెంబి మండలంలో సరైన ధ్రువపత్రాలు కలిగి లేని, లైసెన్స్ లేని డ్రైవర్ వాహనాన్ని నడిపి నట్లు అయితే అలాంటి వారిపై పై అధికారులకు తెలిపి, అలాంటి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకునేలా చేస్తాం. ఈ విషయంపై పోలీసులు, ఆర్టీఏ అధికారులు దృష్టి సారించాలి.

## యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ

**కాసిపేట,జూన్ 16, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోనిపోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ ఆధ్వర్యంలోదేవాపూర్ స్టేషన్ పరిధిలోని గట్రాపల్లి,సోనాపూర్, లక్ష్మీపూర్ గ్రామస్తుల యువకులకు క్రికెట్ కిట్లు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండమర్రి సిఐశశిధర్ రెడ్డి,దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు,యువకులు పాల్గొన్నారు.



బీమా సౌకర్యాన్ని

## ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**కడెం,జూన్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

బ్యాంకులలో అందించే బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు



సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ డివిఎస్ రామారావు కోరారు.శనివారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏర్పాటుచేసిన ఖాతాదారుల సమావేశంలో వారు ఖాతాదారులకు బీమా సౌకర్యాలపై వివరించే అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆయా బ్యాంకులలో బీమా చేయించుకోవాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరుగుతే బీమా ఆవశ్యకత పట్ల ఖాతాదారులకు వివరించారు ప్రతి ఒక్కరు బీమా పాలసీ కలిగి ఉండి వారి కుటుంబానికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కడెం మండల కేంద్రంలో బీమా పొందిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మృతిచెందగా వారి కుటుంబానికి 20 లక్షల రూపాయల చెక్కును కూడా అందించడం జరిగిందన్నారు. ప్రజలు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ జనరల్ మేనేజర్ అబ్రహం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ అంజాచారి,ఏపీఎం రాజారం బ్యాంక్ అధికారులు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణీ

**ఉట్నూర్,జూన్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని వెద్మ బొజ్జు పటేల్ యువసేన,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బొజ్జు పటేల్ యువసేన,



కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఓ పేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఈ ప్రాంతానికి భవిష్యత్తులో మరిన్ని సేవలందించాలని,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెద్మ బొజ్జు పటేల్ యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజు జాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన ఆడే గజేందర్

**నేరడిగొండ, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని శంకరపూర్ గ్రామానికి చెందిన రాజు జాదవ్ లారీ ఢీ కొట్టి మృతి చెందిన సంగతి తెలుసుకొని శంకరపూర్ గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబాన్నిపరామర్శించి సానుభూతి తెలియజేశారు.కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈయన వెంట ఏ ప్రభుత్వం చందర్ రెడ్డి ,రాజు రెడ్డి తుడుసం శంకర్, బి పోతారెడ్డి ,మౌలానా గ్రామస్తులు ఉన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఇంద్రవెల్లి,జూన్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన





వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెస్రం నాగనాథ్ ఆధ్వర్యంలో కెస్లాపూర్ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేస్లాపూర్ నుండి ముత్నూర్ గ్రామం వరకు ద్విచక్ర వాహనలతో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీగా తరలి వచ్చి కుమ్రం భీం కూడలి వద్ద కేక్ కట్ చేసి ఇరువురికి స్వీట్లు తినిపించి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెస్రం నాగనాథ్ మాట్లాడుతూ ప్రజా అంకిత భావంతో పనిచేస్తూ ఉన్న ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను మరెన్నో జన్మదిన వేడుకలు జరపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగోబా పీఠాధిపతి మెస్రం వెంకట్ రావ్, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోమరే నాగోరావ్,మెస్రం హన్మంతు,మాజీ సర్పంచ్,కినక జుగదిరావ్, మడవి లచ్చు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు ఉచితంగా పండ్లను పంపిణీ చేశారు. అనంతరం అంబేద్కర్ కూడాలి వద్ద ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఇరువురికి స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముకడే ఉత్తం, పట్టణ అధ్యక్షులు ఎండి జహీర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రావ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మసూద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్,మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ రోజున గోవధ జరగవద్దు.
## - బిజెపి అధ్యక్షులు సాబ్లె సంతోష్.

**నేరడిగొండ, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్.**

సోమవారం జరిగే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు ఆవులను చంపవద్దని గోమాతను తల్లిగా పూజించే సంస్కృతి మన భారతీయులదని అన్నారు గోవధ నిషేధం చేయాలని ఎవరైనా గోవధ చేస్తే తగు చర్యలు తీసుకోవాలని దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈయన వెంట సుఖం పరశురామ్ జాదవ్ చో కృపల్లి రాములు అశోక్ ఏ కార్యకర్తలు ఉన్నారు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గోవధ చేసిన వారిని
# చట్టరీత్య శిక్షించాలి... బీజేవైఎం



**తలమడుగు,జూన్ 16, సూర్య మేజర్ న్యూస్**

బక్రీద్ పండగలో గోవధ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీజేవైఎం మండల అధ్యక్షులు దాతాజీ కిరణ్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని బీజేవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశం ప్రకారం బక్రీద్ పండగకు గోవాదను అడ్డుకోవాలని ఆదివారం రోజు ఇంచార్జ్ ఎస్సై సురేందర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. మన్య ప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం వారు ఇటీవల ఎమ్మెల్యే రాజాసింగ్ వేసిన పిటిషన్ పరిశీలించి బక్రీద్ పండగకు గోవధ మరియు గోవుల అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలని చేస్తే చట్టరీత్యా కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశించారు అని బీజేవైఎం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు దాతాజీ కిరణ్, పొట్టిపెల్లి శ్రీనివాస్, గోడం భుజంగరావు,గిరిజన మోర్చా అధ్యక్షులు కోరండ్ల పురుషోత్తం, చేలకా గంగాధర్ తదితరులున్నారు.

## రైతులకు 2 లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి
### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి, కొండు బానేష్.




**బెల్లంపల్లి, జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులకు కూలికి వచ్చిన వారికి కూడా కూలి డబ్బులు ఇవ్వలేక అల్లాడిపోతున్నారు. రైతులకు ఇచ్చిన హామీలు చేయడంలో మాత్రం ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు క్రాప్ లోను ఏకకాలంలో 2, రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందారపు రాజేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు రైతు సంఘం, అల్లలా రామస్వామి, కె. సాయికుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ సోమవారము విద్యుత్ ప్రజావాణి

**కౌటాల,జూన్ 16 ,సూర్య మేజర్ న్యూస్**

కౌటాల సబ్ డివిజన్ విద్యుత్ వినియోగాదారులకి ప్రతీ సోమవారం కౌటాల సబ్ డివిజన్ కర్యాలయం మరియు సిర్పూర్-టి, కౌటాల,బెజ్జూర్ సెక్షన్ కార్యాలయాల యందు ఉ" 10:00 నుండి మ" 1:00 వరకు విద్యుత్ ప్రజావాణి నిర్వహి స్తున్నట్లు ఏ యి రవీందర్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు, కావున విద్యుత్ కి సంబందించిన సమస్యలు ఉన్నటువంటి సిర్పూర్, కౌటాల, బెజ్జూర్,పెంచికల్ పేట్ మరియు చింతలమానేపల్లి మండల విద్యుత్ వినియోగదారులు సత్వర పరిష్కారాలు మరియు సరియైన సూచనల కోసం హాజరు అయి తమ సమస్యలు తెలియజేయాల్సిందిగా కోరుతున్నారు.

# యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ

**కాసిపేట,జూన్ 16, సూర్య మేజర్ న్యూస్**



యువత చెడు అలవాట్లకు అలవాటు పడకుండా, దూరంగా ఉండాలని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ సూచించారు. ఆదివారం కాసిపేట మండలంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి లు ముత్యంపల్లి, దుబ్బగూడెం యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమం ఉద్దేశించి ఏసిపి, సీఐ లు మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత,యువత తలుచుకుంటే ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చనీ,అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు. క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని ,విద్యార్థులు యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉదయం వ్యాయామం చేయాలి, ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. యువకులు, గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు వెళ్లకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. గ్రామాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని, అసాంఘిక శక్తుల గురించి ఎటువంటి సమాచారమైనా పోలీసుల కు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి , కాసిపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, ముత్యంపల్లి, దుబ్బగూడెం గ్రామాల యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తలమడుగులో
## శ్రీ వెంకటేశ్వర స్వామి 45.వ ఆలయ వార్షికోత్సవం

**తలమడుగు,జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**



తలమడుగు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం.. ఆలయ 45 వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు. ముద్దం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తలమడుగు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించి. 45 సంవత్సరాలు. పూర్తయిందన్నారు.. గ్రామంలో ఆలయం నిర్మించిన నాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం.. వార్షికోత్స కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఆలయ నిర్మాణంతోనే గ్రామం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఆలయ పూజారి. నేరెళ్ల కళ్యాణ్ కుమార్ అభిషేకం. అర్చన. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో.. అనే కమిటీ సభ్యులు తిరుపతి రెడ్డి. రామ్ రెడ్డి. పద్మాకర్ రెడ్డి. ప్రవీణ్ రెడ్డి,నరేందర్ రెడ్డి,రమేష్,శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు
### - ఆలయాల్లో పూజలు, రక్త దాన శిబిరం ఏర్పాటు



**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు జన్మదిన వేడుకలను ఆదివారం రోజున ఖానాపూర్ మండలంతో పాటు, పట్టణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,



నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నియోజక వర్గంలోని పలు ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల రామాలయంలో ఎంఎల్ఏ పుట్టినరోజును పురస్కరించుకుని మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్ , కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో కాంగ్రెస్ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొనికేని దయానంద్ మాట్లాడుతూ ఖానాపూర్ నియోజక వర్గ ఎంఎల్ఏ బొజ్జు పటేల్ జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమనికి స్వచ్ఛందంగా వచ్చి రక్తం దానం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని మనం చేసే రక్తదానం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుందని రోజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు 50 మందికి పైగా రక్తదానం చేశారని అన్నారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలలో మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, కావాలి సంతోష్, అమనుల్ల ఖాన్, జన్నారపు శంకర్, నేరెళ్ళ సత్య నారాయణ, విరేశ్, శోభన్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## నేరడిగొండ మండల నూతన,ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**నేరడిగొండ,జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

నేరడిగొండ మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షులుగా షేక్ ఫసియొద్దీన్,అధ్యక్షులుగా గాజుల దేవేందర్,ఉపాధ్యక్షులుగా ఎండి. అజహర్,ఏలేటి సృజన్ రెడ్డి,కార్యదర్శిగా సిహెచ్,మధన్ సింగ్ ప్రధాన కార్యదర్శి,జాదవ్ రామారావు. దస్తూరిగా పొన్న నవీన్. కోశాధికారిగా స్వామి గౌడ్,సలహాదారులుగా,గాజుల శ్రీకాంత్,నలిమెల పోతన్న,పొన్న సతీష్,ఆకుల అశోక్‌లను ఎన్నుకున్నారు, ఈ సందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ. సంఘ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నా పై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన,పాత్రికేయ మిత్రులకు,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సూర్య

సోమవారం 17 జూన్ 2024

## నిర్మల్ జిల్లా నుండే కలెక్టర్లుగా బాధ్యతలు ప్రారంభించడం విశేషం

**నిర్మల్ జూన్ 16 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఏర్పడిన తర్వాత అభిలాష అభినవ్ 2వ మహిళ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఏర్పాటు అయిన తరువాత తొలి మహిళగా ఎం. ప్రశాంతి ఆగస్టు 2018 నుంచి ఫిబ్రవరి 20 వరకు కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. అంతేకాకుండా ఇప్పటివరకు కలెక్టర్‌గా పనిచేసిన ఎం. ప్రశాంతి, ముషారఫ్ అలీ, వరుణ్ రెడ్డి,ఆశిష్ సాంగ్వాన్, అభిలాష అభినవ్ ఇక్కడి నుండే జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు ప్రారంభించడం విశేషం.

## కడెం మండలంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**కడెం,జూన్ 16, సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మదినం సందర్భంగా కడెంలో కాంగ్రెస్ శ్రేణులు వేడుకలని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకి పండ్లు పంపిణీ చేసి అనంతరం హరితా రిసార్ట్‌లో కాంగ్రెస్ నాయకులు చెట్లు నాటి కేక్ కట్ చేసి



జన్మదిన వేడుకలుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ఎస్సై సెల్ జిల్లా అధ్యక్షులు తరి శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాజీద్ ఖాన్ , మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి, నాయకులు ముస్కు రాజు, గోళ్ల వెంకటేష్, లక్ష్మాన్, బొడ్డు గంగన్న,భూషణం, రమేష్, ముడికే మల్లేష్ యాదవ్,కోల శ్రీనివాస్,చిన్నయ్య ,రహీం, ఇందూర్, సలీం ,భూమన్న, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి సహాయం

**నిర్మల్ జూన్ 16, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన శశికాంత్ ఇటీవలే అకాల మరణం పొందారు. ఈ విషయం తెలుసుకున్న తనతో పాటుగా డిగ్రీ చదువుకున్న మిత్రులు అందరూ ఆ మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు.అతనికి ఇద్దరు కుమార్తెలు ఉండడంతో మానవతా దృష్టితో వారి చదువు కొరకు రూ. 20,500లు ఆర్థిక సహాయం అందజేశారు. తమతో ఉన్న మిత్రుడు అకాల మరణం తీరని లోటని వారు పేర్కొన్నారు.

## మంత్రికి వరి ధాన్యం కుచ్చుల అందజేత

**నిర్మల్ జూన్ 16, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కను జిల్లా డిఆర్డిఓ విజయలక్ష్మి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా సమైక్య ఆధ్వర్యంలో తయారుచేసిన పక్షులకు ఆహార ధాన్యాలు అందించే వరి ధాన్యం కుచ్చులను మంత్రికి అందజేశారు. పక్షుల కోసం ప్రత్యేకంగా మహిళ సమైక్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కుచ్చులను తయారు చేయించిన ఆమెను అభినందించారు.



## ఎంపీడీవో కార్యాలయం ఇచ్చట సెలవు దినాల్లో కూడా పనిచేయబడును



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం పనిచేస్తున్నారంటే ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఇక్కడి అధికారులకు ఎంత ప్రేమో...? కాకపోతే ఆ ప్రేమ ఓ పార్టీ నాయకులు చెప్పిన వారికే అందుతుందని అనడంలో అతిశయోక్తి లేదు. వివరాల్లోకి వెళ్తే లక్షెట్టిపేట పట్టణంలో గల ఎంపీడీవో కార్యాలయం ఆదివారం కూడా తెరిచే ఉంది.ఏమి జరుగుతుందని అరా తీయగా ఓ పార్టీకి చెందిన రాజకీయ నాయకుడికి చెందిన గ్రామస్థుల నుండి కంప్యూటర్ ఆపరేటర్ ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నాడు. ప్రతి రోజు ప్రజాపాలన దరఖాస్తులు ఇవ్వడానికి ఎంతో మంది వృద్ధులు, మహిళలు, ఎంతోమంది ఇబ్బందులు పడుతూ క్యూ లైన్ లో నిల్చుంటున్నారు.టోకెన్ ద్వారా దరఖాస్తులను స్వీకస్తున్నారు. కానీ కొంతమందికి ప్రత్యేకంగా సెలవురోజుల్లో దరఖాస్తులు స్వీకరించడం పలు విమర్శలకు తావిస్తుంది. పని దినాల్లోనే సరిగా పని చేయని సిబ్బంది సెలవురోజుల్లో పని చేయడంలో అంతర్యామేమిటా..? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలంటే ఒక్కో ఊరును ఒక్కో రోజు పిలిచి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించాలే కానీ ఇలా చేయడం సరికాదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై ఎంపీడీవో సరోజను వివరణ కోరగా ఎలాగైతే ఏముంది పనిజరిగితే మంచిదేగా.. అనడం కొసమెరుపు.

## బెల్లంపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా గజ్జల రామనాథ్

**బెల్లంపల్లి జూన్ 16 సూర్య మేజర్ న్యూస్:**

డిసిసి ప్రెసిడెంట్ సురేఖ ప్రేమ్ సాగర్ ఆదేశానుసారం మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామగిరి బానేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వాస్తవ్యులు గజ్జల రామనాథ్ ను బెల్లంపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తుంగల మల్లేష్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగినది. తదుపరి గజ్జల రామనాథ్ మాట్లాడుతూ నాకు ఈ యొక్క బెల్లంపల్లి ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు, మరియు నన్ను గుర్తించి నాకు ఈ పదవి కూడా పెట్టినందుకు ఆ పదవికి నేను న్యాయం చేస్తానని మరి నాకు నియామక పత్రం పత్రం అందించిన డిసిసి ప్రెసిడెంట్ కొక్కిరాల సురేఖ కు మరియు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్, చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, పార్లమెంట్ సభ్యులు వంశీ కి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నగరి పీతం ,అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉదయ కాంత్ మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామగిరి బానిష్, పిసిసి మెంబర్ చిలుముల శంకర్, మత్తమారి సూరిబాబు, రాష్ట్ర ఓ బి సి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్, పీసీసీ ప్రచార కార్యదర్శి నాతరి స్వామి, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, మత్తమారి సత్తిబాబుకు మరియు డిసిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ తుంగళ మల్లేష్, బెల్లంపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయలింగన్న, బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు అందరికీ నా యొక్క కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు.



## పోలీస్ మీకోసం కార్యక్రమంలో భాగంగా యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేసిన తాళ్ళగురజాల పోలీసులు



**బెల్లంపల్లి టౌన్ జూన్ 16 సూర్య మేజర్ న్యూస్**

తాళ్ళగురజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామ పరిధి లో యువకులకు , రామగుండం సిపి ఆదేశాల మేరకు, పోలీసు మీకోసం కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్జలొద్దిన్ క్రికెట్%ం%వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత,యువత తలుచుకుంటే ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని ఉన్నత శిఖరాలను,అధిరోహించవచ్చు అంతటి శక్తి యువతకి ఉంది అన్నారు. క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని ,విద్యార్థులు యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉదయం వ్యాయామం చేయాలి, ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు.యువకులు, గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు వెళ్లకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సంపాదించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరినారు. మీ గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని, అసాంఘిక శక్తుల గురించి ఎటువంటి సమాచారమైనా పోలీసుల కు అందించాలని ఈ సందర్భంగా సిఐ యువకులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తాళ్ళగురజాల సబ్ ఇన్స్పెక్టర్ నరేష్, పోలీస్ సిబ్బంది, యువత, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన వంతెనలు



**నిర్మల్ ప్రతినిధి జూన్ 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని సిద్దాపూర్ స్వర్ణ వాగుపై గల వంతెన,అర్లి సమీపంలో గల సుద్ద వాగు పై గల వంతెన ప్రమాదకరంగా మారాయి. ప్రతి యేడు కురుస్తున్న వర్షాలకు దెబ్బతింటూ కనీస మరమ్మతులకు నోచుకోలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుంది.వీటితోపాటు జిల్లాలో లో లెవెల్ వంతెనలు కూడా దెబ్బతిన్నాయి. వీటిని బాగు చేయించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## డివైడర్ మధ్యలో చెట్ల కొమ్మల తొలగింపు

**నిర్మల్ జూన్ 16, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి గండి రామన్న ఆలయం వరకు వెళ్లే జాతీయ రహదారిపై డివైడర్ మధ్యలో ఉన్నటువంటి చెట్టుకొమ్మలను మున్సిపల్ అధికారులు తొలగించారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ఎక్కువగా పెరగడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా ఉండడంతో చెట్లు కొమ్మలను మున్సిపల్ సిబ్బంది సహాయంతో తొలగించారు.

